# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!



## ఇప్పుడున్నదే మంచిగున్నది

నాకింత ఎవుసం ఉన్నది. నాకున్న భూమితో పాటు కౌలుకు తీసుకుని ఎవుసం చేస్తున్న. సీఎం కేసీఆర్‌కు రైతుల బాధలు అన్ని తెలుసు. భూముల రికార్డులు సరిదిద్ది కొత్తగా పాసు బుక్కులు ఇచ్చిండు. ధరణి వచ్చినంక మా భూములు మాకే ఉంట యన్న భరోసా వచ్చింది. అర్ధరాత్రి చూసు కున్న మా భూమి సర్వేనంబర్‌తో సహ ఆన్‌లైన్‌లో కనిపిస్తున్నది. తాసీల్దార్, కలెక్ట రాఫీసు ఆఫీస్ సుట్టూ తిరిగే పనిలేదు. కాంగ్రెసోళ్లు ఇప్పుడచ్చి ధరణి తీసేసి వేరేది తీసుకస్తరట. వాళ్ల గవర్నమెంట్ ఉన్న ప్పుడు ఏం జేసింన్రు. ఎందుకు ఒకల భూమి ఇంకొకలకు చేసి పంచాయితీలు పెటిస్తరా.. ఇప్పుడున్న ధరణి మంచిగు న్నది. కొత్తవి తెస్తమని చెప్పుకుంట రైతు లను పరేషాన్ చేయొద్దు.

- దేవి గోవర్ధన్,రైతు-ధర్మారం (ధర్మారం మండలం)



## పట్వారీ వ్యవస్థ వస్తే ఆగమే

పట్వారీ వ్యవస్థ వస్తే గ్రామాల్లో రైతులు కొట్టుకచా వుడే. రెవెన్యూలో దళారులు మళ్లీ ఊరికొకరు పుట్టు కొచ్చి రైతుల వద్ద నుంచి లంచాలు గుంజుడే ఉంటది.



రికార్డులు తారుమారై తయ్. ప్రశాంతంగా బతు కుతున్న రైతులు ఆగమాగ మైతరు. ఎప్పుడూ ఏ రికార్డు ఎవరీ పేరు మీదకు మారుతుందో తెలియదు. ధరణి వచ్చిన తర్వాత రైతుల రికార్డులు భద్రంగా ఉన్నయి. ఒకరి భూమి ఇంకొకరి పేరు మీదకు ఎక్కాలంటే రైతు వేలిముద్ర వేయాలి. సీసీ రికార్డులో కూడా నమోదవుతది. అందుకే ధరణి రైతు లకు ఎంతో మేలు జరుగుతుంది. పట్వారీ వ్యవస్థ వద్దే.. వద్దే. ధరణియే కరెక్ట్. ఇంత మంచిగున్న ధర ణిని తీసివేస్తామన్న కాంగ్రెస్‌ను ఎవరూ నమ్మరు. ఇటువంటి నాయకులను గ్రామాల నుంచి రైతులం దరూ తరిమికొడ్తరు.

-పందెన నర్సింగం, రైతు, ఓదెల

## దళారులొద్దు.. ధరణే కావాలి

పట్వారీ వ్యవస్థను తీసుకొస్తమని కాంగ్రెస్ చెబుతుంది. పట్వారీలు ఉన్నప్పుడూ ఊరికి కొందరు దళారులు ఉండి లంచాలు తీసుకుని పనులు చేపిచ్చేటోళ్లు. రికార్డులు సరిగా



లేవని సరి చేయాలని పైసలు పెట్టించేవాళ్లు. రికా ర్డులు అన్నీ తప్పులుగా ఉండేటివి. ధరణి వచ్చింది. రైతుల సమస్యలను తీర్చింది. ఏ భూమి ఎక్కడా ఉంది. ఎవరికీ పట్టా ఉందని తెలుస్తుంది. ఆ రికా ర్డులు మార్చడం ఎవరీ తరం కాదు. రైతు వేలి ముద్ర లేనిదే ఏ పని చేయడానికి వీలు ఉండదు. కాబట్టి ఏం జరిగినా రైతుకు తెలిసే జరుగుతది. పట్వారీ వ్యవస్థను తీవ్రంగా ఖండిస్తున్న. ధరణి పోర్టలే ఉండాలి. అయినా కాంగ్రెసోళ్లు అప్పుడే కలలు కంటున్రు. వాళ్లు అధికారం లోకి వచ్చేది లేదు.. సచ్చేది లేదు. రైతుల మంతా కేసీఆర్‌కు మద్దతు తెలుపుతున్రు. ఎట్లయిన గెలిపించుకుంటం.

- కర్రె రాజిరెడ్డి, రైతు, కొలనూర్(ఓదెల)

## ధరణి తీసేస్తే రైతులకు అధోగతే..

కాంగ్రెస్ ధరణి తీసేస్తామని చెబుతుంది. మళ్లీ పాత వ్యవస్థతో అరిగోస తప్పదు. లంచం లేనిదే ఒక్క పనీ కాదు. లేదంటే నెలల కొద్దీ ఆఫీసుల చుట్టూ తిరగాలి.



పైసలిస్తే రైతుల భూములు ఒకరి పేరు మీద నుంచి ఇంకొకరి పేరు మీదికి ఎక్కించో టోల్లు. కొత్త పేర్లు పుట్టుకొస్తాయి. పట్టా పాస్‌బుక్‌లో అనుభవ దారు కాలం వస్తే గొడవలు మొదలవుతయి. పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సి వస్తుది. రిజిస్ట్రేషన్ కూడా సరిగా ఉండది. పట్టదాలకు వెళ్లి డబ్బుల ఖర్చుల చేసుకోవడంతో పాటు సాక్షులకు కైకిలి ఇచ్చి తీసుకపోయేటోల్లం. ధరణి పోతే రైతుల ఆత్మహత్యలే జరుగుతాయి. కాంగ్రెసోల్లను నమ్మితే మోసపోతం.

- నల్ల రమణారెడ్డి, రైతు, జీలకుంట (ఓదెల)

# మమ్మల్ని ముంచే కుట్ర

- మళ్లీ పాత పద్ధతితో ఆగం చేస్తరా ● పైరవీకారుల రాజ్యం తెస్తరా..
- ధరణిని రద్దు చేస్తే మళ్లీ గెట్టు పంచాయితీలే ● తాకులాటలు పెట్టే వాళ్లను తరిమి కొడుతం
- ఎట్టి పరిస్థితిలో కాంగ్రెస్‌ను రానివ్వం ● భూములను కాపాడే బీఆర్ఎస్‌కే మద్దతిస్తం ● స్పష్టం చేస్తున్న రైతులు

పెద్దపల్లి, నవంబర్ 24(నమస్తే తెలంగాణ) : నాడు భూముల గొడవలు అన్నీ ఇన్నీ కావు.. అధికారులు చేసిన నిర్వాకానికి పాలోళ్ల మధ్య గెట్టు పంచాయితీలు.. అన్నదమ్ముల మధ్య కొట్లాటలు.. ఒకరి పేరు బదులు మరొకరి పేరు తప్పు రాస్తే దాన్ని సరిదిద్దుకోడానికి ఏండ్లకాలంగా అధికారుల చుట్టూ తిరిగేది. ఒక్క తిరు గుడే కాదు.. వాళ్లడిగినన్ని పైసలు ముట్టచెప్పనిదే ఫైలు ముంగటికి పోకపోయేది.. ఈ మధ్యల పైరవీకారులు బతికేది.. చేతిల ఇన్ని పైసలుండి కొంత భూమి కొందా మనుకునేటోళ్లకు చుక్కలు చూపించేది. రిజిస్ట్రేషన్ చేసుకోడానికి రిజిస్ట్రేషన్ ఆఫీసు దగ్గర రోజంతా పడిగాపులు పడేది.. అక్కడ ఎంతో కొంత ముట్ట చెప్పనిదే పని కాకపోయేది. పేపర్లు చేతికచ్చినంక మ్యుటేషన్‌కని తాసిల్దార్ ఆఫీసుకు పోతే అక్కడా నెలల తరబడి తిప్పుకునేది.. వీఆర్వోలు ఆ పేపర్ లేదు.. ఈ పేపర్ లేదు.. పేరు తప్పు పడ్డది.. అంటూ ముప్పుతిప్పలు పెట్టేది. చివరికి అన్ని పేపర్లు సరిచే సుకుని పట్టుకెళ్తే తప్పిచ్చుక తిరిగేది.. చివరికి ఎంతో కొంత ముట్టచెప్తే కానీ పనిచే యకపోయేది. పహాణీలల్ల పేర్లు మార్చి ఇబ్బందులు పెట్టేది.. పాసుబుక్కులల్ల తీరొక్క కాలాలతో పట్టాదారుడికి.. కౌలుదారులకు తాకులాటలు ఉండేటివి.. ఇట్ల ఏండ్లకాలంగా కోర్టుల చుట్టూ తిరిగేది. గిట్ల రైతులను అరిగోస పెట్టిన దరిద్రపు వ్యవస్థ ధరణి రావడంతో పీడ విరగడైంది. ఎన్నో సమస్యలకు పరిష్కారం లభిం చింది. భూములకు భద్రత లభించింది. ఒకరి భూమి మరొకరికి పోదన్న నమ్మకం కలిగింది. ఎక్కడి నుంచైనా తన పేరును భూమి ఉన్నదో లేదో చూసుకునే అవ కాశం వచ్చింది. ఇంత మంచి ధరణిని కాంగ్రెస్ వస్తే రద్దు చేస్తామంటుండడంపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాత పద్ధతి వస్తే మళ్లీ గెట్టు పంచాయి తీలు జరుగుతాయని, తాకులాటలు పెట్టే వాళ్లను తరిమి కొడుతామని హెచ్చరి స్తున్నారు. కాంగ్రెస్ వచ్చేది లేదు.. సచ్చేది లేదని, అట్లాంటి పార్టీని రానివ్వమని, భూములను కాపాడే బీఆర్ఎస్‌కే మద్దతిస్తామని స్పష్టం చేస్తున్నారు.



## ధరణి ఎత్తేస్తే వీఆర్వోలు వస్తరు..

ఇప్పుడు సర్కారు తెచ్చిన ధరణి పోర్టల్‌తో రైతులకు మస్తు మేలు జరుగుతుంది. రికార్డులన్నీ ఆన్‌లైన్‌లోనే అగుపడుతున్నయ్. ఎప్పుడు వడితే అప్పుడు చూసుకోవచ్చు. రైతు సంతకం లేనిదే వేరేవాళ్ల పేరిట భూమి మారే అవకాశం లేదు. మధ్య దళారులు, అధికారులు లేరు. పైరవీకారులకు పైసలియ్యాల్సిన పనిలేదు. కానీ మెదడులేని కాంగ్రెసోళ్లేమో ధరణి ఎత్తేత్త మంటున్నరు. వాళ్లు మతి ఉండి మాట్లాడుతున్నరా? ఈ పద్ధతి పోతే వీఆర్వోలు మళ్లస్తరు. మళ్లా భూముల పంచాయితీలు మొదలైతయ్. రాత్రికిరాత్రే కౌలుదారు అసల్దారైతడు. రైతులు గూడా ఆలోచించాలి. గసొంటి కాంగ్రెస్‌ను తీసి అవతల పారేయాలె.

- అంకతి భీమయ్య రైతు వేంనూర్



## దళారులు పత్తాలేకుండపోయిన్రు..

సీఎం కేసీఆర్ ధరణి వల్ల దళారులు, మధ్యవర్తులతో అవసరం లేకుండా పనులు అవుతున్నయ్. గతంలో పని కోసం తహసీల్ ఆఫీస్‌కు పోతే ఏ పని కావాలన్నా దళారులను కలవాల్సి వచ్చేది. కానీ ప్రస్తుతం అలాంటి ఇబ్బందులు లేవు. రైతులు సుఖంగా, సంతోషంగా ఉండాలంటే ధరణి మాత్రమే ఉండాలి. పటేళ్లు, పట్వారీలు ఎట్లుండెనో ఇప్పటి వాళ్లకు తెల్వదు. నా ఎరుకకు పటేళ్లు, పట్వారీలు తమకు నచ్చిన వారి పేరిట భూములు రాసే టోళ్లు. దీని వల్ల ఊళ్లల్ల మస్తు గొడవలు అయితుండే. ఒకరి భూమిని ఇంకొకరి పేరు పై రాసేటొళ్లు .ఇప్పుడు కాంగ్రెస్ వాళ్లు ధరణి తీసేస్తే మళ్లీ పాత రోజులు వస్తయి. ఊళ్లో రైతులంతా పట్వా రీల చుట్టు తిరిగేటోళ్లు. ఇప్పుడు కొనుగోలు చేసిన వెంటనే పట్టా మార్పిడి అవుతుంది. గతంలో ఇట్ల ఉండేది కాదు. అలాంటి ధర ణిని తీసేద్దామని కాంగ్రెస్ నాయకులు అంటున్నంటే.. గోస పెట్ట డానికే అని అర్థమవుతున్నది.

-మారగోని సమ్మయ్య, ఆరెంద, మంథని రూరల్